నవసమాజ సాహిత్య స్వరూపం

జీవితపు విలువలలో వస్తున్న మార్పుల చిత్రీకరణ

'ఫిబ్రవరి 24వ తేదీన అనకాపల్లి కల్చరల్ అసోసియేషన్‌లో శ్రీ మహీధర రామమోహనరావుగారు 'నవల - సమాజము' అనే విషయంమీద ఉపన్యసించారు దానినిసంగ్రహంగాదిగువనిస్తున్నాం. ఈసమస్య చాలావిస్తృతికలది, బహుముఖాలుగాపరిశీలించవలసిన దిను పాఠకులూ పరిశీలకులూ సాహిత్య విమర్శకులూ అటువంటిప్రయత్నంపాగించవలసివున్నదనే భావనతో దీనినిపాఠకుల ముందుంచుతున్నాము. — సం.]

"నవల - సమాజము" అనేది నేటి మన ఉపన్యాస వస్తువు. ఇది చాలా విస్తృతి గలదీ, లోతైనదీ, బహుముఖాలుగా పరిశీలించవలసినదీను.

మన తెలుగు సాహిత్యంలో ప్రస్తుతం నవలల యుగం నడుస్తూంది. విశాలాంధ్ర ఏర్పడి సమాజవికాసం, పునర్నిర్మాణక్రమం ప్రారంభం కావటమూ, ఈ నవల ప్రధాన సాహిత్య రూపంగా వికసన పొందడమూ యించుమించు ఏకకాలీనాలు అని చెప్పతోచన్నవి.

'నవల - సమాజము'

ఆ మాటలో నేవుంది - ఇక్కడ ఇప్పిన సమాజం సర్వకాలీనంకాదనీ, ఒక ప్రత్యేక చారిత్రక యుగానికి సంబంధించిన సమాజం మాత్రమే మన దృష్టిలో వున్నదనీ అర్థం.

చారిత్రకంగా సమాజం తన ప్రగతి క్రమంలో అనేక దశలూ, అంతర్దశలూ గడిచింది. ఆయా దశలూ, అంతర్దశలలో తత్తదను గుణమైన సాహిత్య రూపాలు తల ఎత్తుతూంటాయి. సాహిత్య ప్రక్రియలు విస్తరిస్తుంటాయి. రాజులు, మహారాజులు, ప్రభువుల ప్రాబల్యం వున్న సమాజంలో ప్రబంధంలాగే, తదనంతరకాలపు సమాజంలో నవలది ప్రముఖ స్థానం.

కావ్యవస్తువు ఏ రాజులూ, మహారాజులూ వారి కిష్టమైనవారూ, ముఖ్యులూ, ప్రణయాలూకు మాత్రమే పరిమితమై వుంటున్నదల్లా సామాన్యమానవుని చుట్టూ పరిభ్రమించ సాగింది. సమాజంలోని విశీర్ణమై పోతున్న శక్తులు, విలువలు, ఉదీయమానంఅవుతున్న నూతన మానవుడు, మానవుని విలువలు, సాహిత్యానికి ఉపజీవ్యాలయ్యాయి. మారిన విలువల ప్రచారసాధనంగా నవలకావ్యం ప్రాముఖ్యత వహిస్తుంది. ఎవరికో కొద్ది మందికి అర్థమయ్యే కావ్యరూపం పరికి రాదు. ఎవరో చదువుతూంటే మరొకరికి అర్థం చెప్తూంటే ఆనందించగల పురాణ ఫక్కి నడవదు. అక్షరజ్ఞానం వున్న ప్రతి ఒక్కరూచదవగలగాలి. చిన్న వారికి అర్థం కావాలి. తన జీవితం, జీవిత పరిస్థితులు, మంచి - చెడ్డలు, పాత్రలలో అనుభూతి పొందాలి. అప్పుడే సమాజంలోవస్తున్న మారిన జీవిత విలువల కోసం ప్రయత్నమో పోరాటమోచేయడానికి సాహిత్యం మానవునిచేతిలో పరికరం కాగలుగుతుంది.

యూరపీయన్ సాహిత్యంలో మన కున్న సంబంధాలు తెలుగులో నవల పుటుకకు కారణమని మనం ఎరుగుదుం. మనతో సంబంధాలు ఏర్పడేకాటికి, దృఢపడేకాటికి యూరపులో, ముఖ్యంగా బ్రిటనులో ఫ్యూడలిజం కకావికలిపోయింది. పనుకుల ఉత్పత్తిదశ విజృంభణాంగా వుంది. ఆ దశకు అనుగుణంగా అయిన సాహిత్య రూపం - నవల - బాగా విలదొక్కుకుంది. మన ఆర్థిక వ్యవస్థలో వ్యాపార పనుకుల ఉత్పత్తి పద్ధతిని అంటుపట్టినట్లే, మన సాహిత్యంలోకి నవలకూడా వైనుంచివచ్చి నిలదొక్కుకొన్నదే.

పనాజక్రమంలో మన సమాజంలో కూడ వ్యాపార పనుకుల ఉత్పత్తి విధానం వెలసి వుండేదనీ, విజయనగర రాజుల పాలన కాలం కాటికి అది మొలకెత్తుతూందనీ, యూరపీయనుల రాక ఆ సహజ పరిణామాన్ని అరికట్టి తనకనుకూలమైన పద్ధతిలోఅంటకట్టిందనీ మన చరిత్ర కారులంటారు.

సాహిత్యంలో కూడా అటువంటి పరిస్థితే కనబడుతూందనిపిస్తుంది. మన ప్రబంధ సాహిత్యం మధ్యన పింగళి సూరన్న ప్రాపిన కళాపూర్ణోదయానికి నవల లక్షణాలున్నాయని సాహిత్యకారులనడంవుంది. కథాకల్పనం, ప్రారంభించి కథను నడిపిన తీరు మాత్రమే కాదు అసలు వసువులో కూడ మార్పుంది.

తొలిరంపు దమదోయి
త్రుళ్ళింతల విడంగ
దగుచోట్ల గుద్దంట
తివ్వి తివ్వి
అడుగు తుంపుగాచెక్కు
టద్దంబులను బర్వ
మళ్ళీకు మడవలు
మార్చి మార్చి

ఏమిటికైనా దాన్ని రోగి రోగి యెల్ల పనుల నొనర్చునంపెను మెసగు.

సూర్యాత్రి ఆ పనుల్ని దుఃఖపడుతూ చెప్పుతేదు. ఇంపులో నే చేసింది. ప్రకృతిన పొందర్యం - శాలీనుడికి ఇష్టం అంతవరకు ఆ అందగత్తె ముఖం చూడని కాడల్లా. .

...తన యుత్తరీయపు మునిగొంగు పండుడిచెదనిన్నిపోలుపుకున్నులిందువుల్.

అంతే కాదు...

...పడతి మెడ రంగు చెక్కిళుల బర్వెడు ఘర్మముగాంచి యంతనా బడలిక మాడలేకెడువు! పాట్లకు తొచిన లంగిలించుకొ! కుచ్చడు తమకంబులోడ తల గ్రుచ్చి కవుగింట దేర్చి వత్తిళ్ళ!

అసలు జీవనము, ప్రేమ, స్త్రీ-పురుష సంబంధాలతో చొప్పించిన ఈ నూతన కళ్యాణ-పతిధర్మత్వం- మొదలయినవాని విషయంలో మారనమాలిన దృక్పథం ప్రబంధ సాహిత్యానికీ, ఆ కాలం నాడున్న శిథిలం అయిపోతూ నేవున్నా సమాజ స్థితికి భిన్నం.

సమాజంలో తలఎత్తుతున్న నూతన శక్తుల ప్రభావాన్ని మనం కళాపూర్ణోదయంలో చూస్తున్నామని నా అభిప్రాయం. రాజులు, రాజకుమారుల ప్రణయలీలాపాలు మధ్య నే సామాన్య వ్యక్తి సాహిత్యంలో చోరబడ్డాడు. అదే ఇక్కడి ప్రత్యేకత.

అయితే ఆమన తీసుకొన్న సాహిత్య రూపం అదే. వర్ణనలూ మొదలయినవి కూడా పూర్వపద్ధతిలోనే నడిచేయి. ఆ కావ్యం అనంతరం శతాబ్దాలు అంత బలీయమైనదీ, అంతకన్న దూరం అడుగు యుంచుకోవలసినదీ వచ్చివుండలేదు.

దీనివల్లనే సాహిత్యంలో వస్తున్న సంధి దశఅది అని, ఆర్థికరంగంలోవచ్చిన ఆటంకాలూ, తిరోగతితో ఈ ధోరణి బలపడడానికి అవకాశాలూ, అనుకూల్యతా కలిగించలేకపోయిందని భావించవచ్చు.

శ్రీ మహీధర రామమోహనరావు

కేమో. అది పరిశీలకులకు మంచి వస్తువవుతుంది. ఇదో క్లిష్టతరమైన గతి. ముఖ్యమైనదేమంటే ప్రశ్నోత్తర సమాజ చిత్రణమూ, నవల కల్పనమూ సాహిత్యంలో అడుగుపెట్టేయి. అయితే ప్రతి ఒక్కొక్క రచనమూ తీసుకొని పరీక్షకు పెట్టబోయినా, ఏదో ఒక సంవత్సరాన్నో, గ్రంథమునో తీసుకొని 'బ్రి'గీసుకోయినా కుదరదు. అస్పష్టత కనబడనూ కనబడదు.

నవల అనే సాహిత్య రూపాన్ని మొదట ప్రారంభించిం దెవరు? మొట్టమొదట నవల ఏది? - అనే మీ మాంస మున కిక్కడ ముఖ్యం కాదు. మన సాహిత్యంలోకి 19వ శతాబ్దం చివరి భాగంలో నవల అడుగుపెట్టింది. ఆకాటినుండి నేటివరకది విస్మయకరస్తువులో, శిల్పంలో అనేక పరిణామాలను పొందింది.

ఎన్ని పరిణామాలు వచ్చినా నవలలో మనం చిత్రించేది మానవుణ్ణి మానవుణ్ణి కూడా మిత్రుల మధ్య కుటుంబం మధ్య సమాజం మధ్య జీవిస్తున్న మానవుణ్ణి మనం చిత్రిస్తాం. ఎన్ని మెలికలుతిరిగినా సమాజంతో సంబంధాలేని శేష, మానవుణ్ణి నవలలో తీసుకురావడం సాధ్యం కాదు. మిగిలిన కళారూపాలు, దీనికి వున్న ప్రత్యేకత అదే.

అయితే మానవుణ్ణి మనం చిత్రించే పద్ధతి సమాజం విమర్శనమై మనకున్న ఆలోచనా ధోరణినిబట్టి వుంటుంది. ఆ ఆలోచనా ధోరణి చారిత్రక పరిస్థితుల్ని బట్టి నియమితం అవుతూంటుంది. ఈ వేళకే కాదు. ఎప్పుడూ అంతే.

ప్రజానామేవభూత్యర్థం
సతాం శైలరవ గ్రహిరో!

ప్రజల క్షేమం కోసమే దిలీపుడన్న రాజు వారినుంచి పన్నులు పుచ్చుకున్నాడంటూ -

సహస్రగుణముత్స్రష్టు
మాదత్తే హిరసంరదిః!

సూర్యుడు నీటిని తీసుకొంటున్నది వేయిరెట్లుగా ఇచ్చేటందుకేనని ఉపమించేడు.

రాజకీయం దశలో సామాన్య మానవుడి పాట్లను గురించి కాళిదాసు ఎరగకపోలేదు. చిత్రించకనూ పోలేదు. శాకుంతల నాటకంలో ఆరో అంకానికి సంబంధించిన విష్కంభంలో పల్లెకాపు యువకుడికీ రాజభటులకీ జరిగిన సంభాషణ చాలు రాజరికపు వ్యవస్థను నిరాకరించడానికి.

కాని, రాజకీయం వుంది. పన్నులు తీసుకొంటున్నాయి. దరిద్రం, బాధలు, హింస, పీడనవుంది. వీనిని తొలగించగల శక్తి మానవుని మంచిదనంలో నే వుందని ఆమన వూహించ గలడు. అందుచేత నే ఆమన రాజు ఎల్లా వుండాలో దిలీపుని వర్ణనంలో చూపించేడు.

సమ్భృత్యయే రతిహిరణ్మయత్వాత్
పాత్రేనధాయార్థ్య మనర్థశీల

—అనిరఘువుహారాజులిక్ష్వజిద్యాగం చేసి సర్వస్వం ప్రజలకు ఇచ్చేసేనని చెప్పడంలో ఆకాలు సంపదను కేంద్రకరించి పోతూండడానికి వివరణను చూపించేడు.

ఆ వివరణను వ్యక్తివివరం.

మన ప్రాచీన సాహిత్యం యొక్క తరువాయి పాడిగింపుగానే మన నవలల ప్రాథమిక దశలో సమాజంలో మనం కోరే మార్పులను వ్యక్తి ఆదర్శ జన్యాలుగా భావించడం సాగింది

వ్యక్తియొక్క మంచిచెడ్డలు సమాజానికివుపాదేయాలూ, అపాదేయాలుగా చిత్రించడం కనిపిస్తూంది. శ్రీ వీరేశలింగం పంతులుగారి రాజశేఖర చరిత్ర, చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి రామచంద్రవిజయం, కొక్కపర్తి వెంకటశాస్త్రిగారి అగ్రహారం, భోగవరపువారి లక్ష్మీప్రసాదు మొదలయిన వారి నిక్కడ వుదాహరణలుగా పేర్కొనవచ్చు.

మాలపల్లిలో సంగదాసు, వెంకటదాసు, వారితండ్రి రామదాసు వారి వారి ధోరణులలో వ్యక్తిగతాదర్శం మూలి సమాజాన్ని ప్రభావితం చెయ్యాలని ప్రయత్నించడం కనబడుతుంది.

ఈ దశ కొంచెం ఇంచుమించుగా 1935 వరకూ సాగిందని తలచవచ్చును. అటు తర్వాత పుట మారింది. అదివరకున్న ఆలోచనకు కేవలం భిన్నమైన దృక్పథం నవలలలో ప్రతిబింబించ సాగింది.

మనిషిలో సద్గుణాలూ, అవగుణాలూ, బలహీనతలూ, ఉత్కృష్ట లక్షణాలూ సమాజం వ్యక్తి జీవితంలో కలిగిస్తున్న ప్రభావానికి ఫలితాలుగా చిత్రించడం ప్రారంభమయింది. శ్రీ గోపీచందు వ్రాసిన 'అసమర్థుని జీవితయాత్ర', రాచకొండ విశ్వనాథశాస్త్రి 'అల్పజీవులు', బుచ్చిబాబు వ్రాసిన 'చివరకు మిగిలేది' మొదలయిన కానిని ఇక్కడ వుదహరించ వచ్చును.

సత్యాగ్రహాలు, యుద్ధాలు, గమ్యాలు, గమ్యాలను చేయలేని పరిస్థితి, ఆశలకు నిలబడలేకపోయిన మధ్యంతర ప్రభుత్వాలూ గదయిలిన మనస్సులలో కలిగించిన ప్రతిబింబాల చిత్రణం ఇది.

అయితే ఈ దశ ఎంతో కాలంసాగలేదు. జీవితానికి స్వాతంత్ర్యం వచ్చింది. తెలంగాణాతో సహా విశాలాంధ్రం ఏర్పడింది. పునర్నిర్మాణం సాగుతూంది. మన కండ్లఎదుట విశాల దిగంత పర్యావసానం రంగం కనిపిస్తూంది. సమాజాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం అనామి, పోటీలు, కక్షలు సాగుతున్నాయి. పురోగమన ప్రయత్నాలలో సమంగా సుధాస్థితికేనా నిలబెట్టాలనే ఆలోచనలు, దిగంతాల ప్రయత్నాలూ సాగుతున్నాయి.

అంటేవ్యక్తి-సమాజమూ, దత్యాం-ప్రతిచర్యాత్మకంగా (action - reaction) సంఘర్షణ పడుతున్న పరిస్థితి- యిది మన నవల సాహిత్యంలో స్పష్టంగా ప్రతిబింబించి తూంది.

శ్రీ జి. వి. కృష్ణారావుగారి 'తీరబాటలు', బట్టిపాటి ఆళ్ళారుస్వామి 'ప్రళయనిషి', మహీధర రామమోహనరావు 'రథచక్రాలు', 'ఓనమాలు', 'కత్తులవంతెన', మొదలయినవి శ్రీ దేవీ 'కాలాతీతవ్యక్తులు' ఎన్నింటినో వుదాహరించవచ్చును.

ఇక్కడ ఒక్కసంగతి మరచిపోకూడదు. ఆయానవలలో అనేక తరహాలూ, కోణాలూ చెందిన చేతన ఇతరం కాలేదని భావించకూడదు. వ్యక్తి ఆదర్శంతో సమాజాన్ని ప్రభావితం చేయడానిని చిత్రించిన శ్రీ పెద్దిభట్ల సుబ్బరామయ్యగారి 'ధృవతారా' 1950 తర్వాతిదే.

(వచనం)

కల్చరల్ అసోసియేషన్ అనకాపల్లి

అనకాపల్లిలోని కారదా గ్రంథాలయానికి అనుబంధ సంస్థగా కల్చరల్ అసోసియేషన్ 1958 లో సంస్థాపించబడింది. డాక్టరు కోటగొండ సుబ్బరాజుగారి ఉత్సాహప్రోత్సాహాలతో ఈ సంస్థ నగరంలోని విద్యార్థులను సమీకరిస్తూ చక్కని కృషి చేస్తూంది. అనకాపల్లిని పట్టి వెలుపల ఒక మూలో రెండుమూర్లో వివిధ విషయాలలో నిపుణులైన తెలుగు వారినిఆహ్వానించి గోష్ఠులు జరిపించడం ఈ అసోసియేషన్ ప్రధాన కార్యక్రమం. ఈ గోష్ఠులలో సాధారణంగా 75-100 మంది సభ్యులు పాల్గొంటారు.

ఫిబ్రవరి 24వ తేదీన ఈ అసోసియేషన్ ఏర్పాటు చేసిన 187వ సమావేశం జరిగింది.

రాజమండ్రిలో కుమారి ధనలక్ష్మి చిత్ర ప్రదర్శనోత్సవం

మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ హెచ్. వి. రామగోపాల్, ప్రొఫెసర్ కె. సి. పణిక్కర్ గార్లవద్ద చిత్రలేఖనాన్ని అభ్యసించిన కుమారి మానికొండ ధనలక్ష్మి (ప్రసిద్ధ చిత్రకారులు శ్రీ మానికొండ రామారావుగారి కుమార్తె) ఆధునిక చిత్రాల ప్రదర్శన కు ఫిబ్రవరి 24వ తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన డా. రామకృష్ణ వేదాంతాయ ప్రాంగణోత్సవం చేశారు. చిత్రకారులు తమ చిత్రలేఖనద్వారా ప్రజలలో దేశభక్తిని, జాతీయోద్దీపనాన్ని కలుగజేయాలని కోరారు. కుమారి ధనలక్ష్మి వృద్ధికి రావాలని కాంక్షించారు.

సభకు శ్రీ దా మెర్ల వెంకటరావు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీధామం అప్పలాచార్యులు ప్రసంగిస్తూ, కవిత్వం మూ లలితకళలూ మానవుని ఆనంద కారణాలన్నారు.

శ్రీ కవికొండల శ్రీరామచంద్రమూర్తి వాళ్లు జీవితానికే ద్రోహం చేసినవాళ్లవుతారు.

ఇది నిత్యజీవితానికి సంబంధించినది. జీవితంలో అసాధారణ పరిస్థితులుఏర్పడినప్పుడు మరికొన్ని జీవితవాస్తవాలు మనుషులను ఎదుర్కొంటాయి దేశభక్తీ, త్యాగమూ,వీరత్వమూ, విప్లవచైతన్యమూ మొదలైనవి ఇలాంటివి. వీటినిస్వకృతిమంగా అభినయించటంకన్న హేయమైనది మరి ఉండదు.

ఇటువంటి జీవిత సత్యాలను గురించి సంఘంలో అవాస్తవికవిద్వేష ప్రబలటం జీవితంయొక్క దుర్గతికి ప్రత్యక్ష నిదర్శనం.

ముందు కళారంగం తీసుకుందాం. కళలలో ప్రతిబింబించే జీవితంలోగాని, పాత్రలలోగాని వాస్తవికత "వీరత్వ" ఏపాటి ఉంటున్నదో ఉండవలసిన దానిలో దళాంతరాలేమి.

చారిత్రకంగా చూస్తే వాస్తవికత ఉన్నవలాగా కచిపడి ఉండవలసిన దనిపిస్తుంది. ఎందుకంటే వాస్తవిక కళ లక్షణాలు మైనవిప్లవపరిణామాలుఅన్నీ జరిగాయి. గ్రాంథిక భాషావాదం వెన్నుదిరిగిపోయింది, సరస్వతి పండితులు తగిలించిన సంకెళ్లను తెంచుకుని ప్రజలవేపు వచ్చింది; రాజకీయంగా పరాధీనత తప్పిపోయింది. ఆంధ్ర రాష్ట్రం కోసం జరిగిన తరుణ్ణ ఫలితాన్ని వచ్చింది తెలుగు కళాకారులను వైక్లవ్య పరచటానికి ఇంకేం కావాలి? కాని చైతన్యం వాళ్లు జీవితానికే ద్రోహం చేసినవాళ్లవుతారు.

ఇది నిత్యజీవితానికి సంబంధించినది. జీవితంలో అసాధారణ పరిస్థితులుఏర్పడినప్పుడు మరికొన్ని జీవితవాస్తవాలు మనుషులను ఎదుర్కొంటాయి దేశభక్తీ, త్యాగమూ,వీరత్వమూ, విప్లవచైతన్యమూ మొదలైనవి ఇలాంటివి. వీటినిస్వకృతిమంగా అభినయించటంకన్న హేయమైనది మరి ఉండదు.

ఇటువంటి జీవిత సత్యాలను గురించి సంఘంలో అవాస్తవికవిద్వేష ప్రబలటం జీవితంయొక్క దుర్గతికి ప్రత్యక్ష నిదర్శనం.

ముందు కళారంగం తీసుకుందాం. కళలలో ప్రతిబింబించే జీవితంలోగాని, ఏపాటి జీవితాన్నిమనంతవాస్తవంగా చిత్రించాలనీ, వ్యక్తులను మరింత సజీవంగా చిత్రించాలనీ కళాకారులమధ్య పోటీఏర్పడి బహు కొద్ది కథా వస్తువులనూ, కవితా సామగ్రినీ, చేకుదిగిరాని ఆశయాలనూ, పరిమితమైన సంఖ్యగల "అచ్చు" పాత్రలనూ, కొన్ని గీసల మధ్య మాత్రమే గానుగెద్దులాగా తిరిగే జీవిత సమస్యలనూ పట్టుకుని ఎందుకు వేళ్ళాడుతున్నాం? ఆకలీ, దారిద్ర్యమూ, ప్రేమా మొదలైన పనుద్యలను తీసుకున్నప్పుడుకూడా వాటిని వాస్తవంగా చిత్రించక ఆదర్శ దృష్టికి అనుగుణంగా వాటిని ఎందుకు "చలు" చేస్తున్నాం?

మన కళల్లో వాస్తవం లోపించిందన

(మిగతా 6వ పేజీలో)

సాహితీ స్రవంతి: నవచైతన్యం

జీవితం వలెనే సాహిత్యమూ ప్రవాహ సదృశం నిత్యమూ కొత్త సెలఏర్లూ, ఉపనదులూ వచ్చి ఈ ప్రవాహంలో కలుస్తూంటాయి.

గత దశాబ్దంగా మన సమాజంలో జరుగుతున్న మార్పులు, దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచంలో శాంతిశక్తులకు, యుద్ధశక్తులకు జరుగుతున్న ఘర్షణ - ఇవన్నీ రచయితలపై గొప్ప ప్రభావాన్ని కలిగిస్తున్నాయి.

సాహిత్యం హృదయంనుండి ఆవిర్భవిస్తుంది విమర్శ మేధస్సు నుండి బయలుదేరుతుంది ఈరెండు పక్కపక్కన వికసించినప్పుడే సాహితీస్రవంతి సాఫీగా సాగుతుంది.

సాహితీరూపాలు కొత్తవి ఆవిర్భవిస్తున్నట్లే, విమర్శా ప్రమాణాలు కొత్తవి ఏర్పడాలి, ఏర్పడుతున్నాయి

పాత సాహిత్యాన్ని కొత్త ప్రమాణాలతో పరిశీలించటంవలెనే, కొత్త సాహిత్యాన్ని పాత ప్రమాణాలతో వ్యాఖ్యానించటమూ పొరపాటే.

ఇలాగే మన సాహిత్యరంగంలో నేడు ఎన్నో సమస్యలున్నాయి

నూతన సాహితీ వ్యక్తీకరణకు, పరిశీలనకు, విశాలాంధ్ర సాహిత్య అనుబంధం ఉపకరించాలని మా ఆకాంక్ష ఈ కృషిలో రచయితలు తోడ్పడగలరనే మా విశ్వాసం. —సం.

విశ్వరూపం

— కౌముది

పాలిమేరలు లేవు నాకు -
నా మనోవిహాయస పరిణాహంలో,
గిర గిర
బొంగరమై తిరుగుతుంది విశ్వంభర
నా శక్తికి యెదురులేదు -
పుడమినుండి యుడులవరకు
మెరపు చూపు సారించును నాజిగీష!
సర్వాశల ఘూర్ణిల్లును, నా
యశోభేరి జలదఘోష!
వైవిధ్యపు శక్రచాప
సౌందర్యం, నా 'తురాయి',
మానవీయ మహోన్నత
దర్శనం, నా గీటురాయి
కరచాలం నా శత్రువు!
మైత్రీ మధురానురాగ
మృదు స్పర్శకు పులకరించి
లోలోపలి విశ్వాత్మకు
ప్రణయ పూజగావింతును
అలసిన కన్నుల కొసపై -
నైరాశ్యపు నిదుర తుడిచి
శాంతి గీతి విరచింతును
కారుణ్యం విరియింతును
రారండి! బధిరులార
హింసోన్మత్తత ముదిరిన
అయుధోప జీవులార
రారండి! యుగ ప్రగతికి
కుంటికాళ్ల వెదురొడ్డెడు
స్థవిరులార
'కడుపే కైలాసం'గా బ్రతుకుతున్న
బడుగులార!
రారండి వినింతును
గాండీవ జ్యాఘంకృతి, కాదుకాదు
వసుధైక మహోజ్వల నవజీవనకృతి!
రండి! చూపింతును, మీ
గుండెలలో సకల విశ్వ
సహజీవన స్థిరాకృతి!

చిత్రజీవితం

జగమేమాయ!

'జగమేమాయ! బ్రతుకేమాయ!' అని తత్వాలు పాటటం ఒకటి, కేవలం ఐహిక చింత మాత్రమేగల పామరుడికి సైతంతీవ్రతరం అయోమయంగా ఉండటం మనకనుభవమే.

ఆకలీ, దప్పీ, దారిద్ర్యమూ, ప్రేమా, ప్రపంచ జ్ఞానమూ, కృత్తి, కోపాలూ, చికిత్సలూ, సామాజిక కృషీ, విరాగాధ్యాత్మికతా, ఆనందమూ, సుఖమూ, దుఃఖమూ, జీవిత సంపన్నతా ఇలాంటి జీవితంలో వాస్తవిక విషయాలు. వీటిని కథా వస్తువులుగానూ, జీవిత సామగ్రిగానూ, ప్రచారసాధనాలుగానూ మాత్రమే ఉపయోగించుకుని

(మిగతా 6వ పేజీలో)

మద్రాసు 'ఆంధ్రఆర్టు' కళాకారులకు సన్మానం

మద్రాసులోని జార్జ్‌టౌన్ వార్‌లో ఇప్టా (ఇండియన్ పీపుల్స్ థియేటర్ ఆర్ట్సు) కార్యాలయంలో 'ఆంధ్రఆర్ట్సు' సంస్థకు చెందిన కళాకారులకు ఫిబ్రవరి 24వ సన్మానం జరిగింది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఈమధ్య నిర్వహించిన నాటక పోటీలలో ఆంధ్ర ఆర్ట్సువారు ప్రదర్శించిన "బాలగిళ్ళ చావడి" అనే నాటకం మూడు బహుమతులను సంపాదించింది. ఉత్తమరచన-ఉత్తమ నటి - ఉత్తమ హాస్యనటుడు బహుమానాలు వారికి లభించాయి. ఆ సందర్భం పురస్కరించుకొని ఈ సన్మానసభ జరిగింది.

"బాలగిళ్ళ చావిడి" ఉత్తమ రచయిత శ్రీ రావి కొండలరావు, ఉత్తమ నటి శ్రీమతి రాధాకుమారి, ఉత్తమ హాస్యనటుడు శ్రీ ఏ. ప్రసాదరావు. ఈ సభకు శ్రీ వి. ఆర్. జయంతి గారు అధ్యక్షత వహించారు.

నటీనటులను ప్రశంసిస్తూ శ్రీయుతులు కె. వి. చలం, డా॥ పి. రామచంద్రారెడ్డి, సినీనటులు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, సినీరచయిత సముద్రాల, నటులు పేకేటి, డా. రాజారావు మున్నగువారు ప్రసంగించారు.

శ్రీ సముద్రాలవారు కవినీ, సినీనటుడు శ్రీ అల్లు రామలింగయ్యగారు హాస్యనటుడు ప్రసాద్‌రావునూ అభినందించారు.

ఆఖరున పాత నాటకాల్లోని రెండు రంగాలను 'ఇప్టా' సభ్యులు ఆంధ్ర, ఆర్ట్సువారు ప్రదర్శించారు.

పోలాండ్ జాతీయగీతాలను గురించి అమెరికా, బ్రిటన్‌ల మధ్య మంతనాలు వారం పదిరోజులలో పూర్తికానున్నాయి.

"కాముమొచ్చిందు కందులేయండి, భాముడొచ్చిందు బియ్యమేయండి"

— శ్రీ మండలి కృష్ణారెడ్డి

JUST ARRIVED!

A Mascow Publications!!

Automatic and Semi - Automatic Lathes

— by. B L. Boguslavsky

Price 5 – 25
Postage Extra 1 – 00

The book contains the descriptions of typical up-to date models of Automatic and semi-Automatic lathes and Automatic transfer machines, as well as instructions for their setting-up and operation.

The simple and straight forward explanations of complex mechine tools and their operation enable this text book to the expediently employed for the training foremen in engineering plants.

Hand Book For Lathe Operators and Foremen

by: — S. Fomin

Price Rs. 2–00
Postage Extra 0-75

The book is intended for lathe foremens and skilled machine operators.

The book includes data on the form and angles of the most commonly used types of cutting tools. It also surveys grades of cemented carbides and gives some hints on the selection of wheels for tool grinding.

Please Contact:

VISALAANDRA PUBLISHING HOUSE,
Machavaram (P o.) : : VIJAYAWADA-4

VISALAANDRA SALES DEPOT,
Besant Road : : VIJAYAWADA-2

గ్రంథ సమీక్ష

ఆరు 'సారో' కథలు

రచయిత: శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి

ప్రకటన విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ - 4

నేటి సమాజంలో వాస్తవంగా వున్న కరుణామయ పరిస్థితులను తీసుకొని, హృదయానికి హత్తుకునే విధంగా చిత్రించారు విశ్వనాథ శాస్త్రిగారు ఈ ఆరు "సారో" కథలను.

"విలువలు" అనే కథలో
"ఈ కమర్షల్ సివిలిజేషన్లో
ధరలేని బజారులో
ఒక నాటి రాత్రి
వెలలేని దాని విలువ
రూపాయిన్నర"

అని పడుపుకత్తి కలవడిన వెలమూలి విషాదగమైన ఘటనను వర్ణించారు.

'మై ప్రామిసింగ్' అను కథలో ఒంటరిగా జీవితం గడుపుతున్న 'నీరజ' అనే పంతులమ్మ ఆశలు, ఆశాభంగాలు వర్ణించారు.

బృద్ధాప్యంలో పాడుపడిన యింటి అరుగుపైచేరి, ఎముకి మేడగదిలో నూతన సంసారం గడుపుతున్న యువతీ యువకుల ఆనందాన్ని కిటికీగుండాచూస్తూ, తన జీవిత చరిత్రను నెమరువేసుకునే విద్యగాని గాథ 'కిటికీ.'

కాకు ఎంతో మక్కువపడిన "జరీ అంచు తెలచీర" కొనుక్కునే అవకాశం లేక పేద కుటుంబంలోని యువతి పడే మానసిక బాధను మరోకథ చిత్రించి వుంది. ఇరుకు పొరుగున వుండే పేద సంసారాల్లోని పిల్లల ఆటపాటలు కొరకు ఎడ్డె, కాపత్రయం "ఇద్దరు పిల్లల" కథలో ద్యోతకమవుతుంది.

మార్యం ఇరవై సంవత్సరాలుగా పని చేసిన కంపెనీ దివాళాతీసి, నిరుద్యోగి కాబోతాడు. ఒక సంవత్సరమంతా పని దొరక్క యాతనపడి, చివరకు 8000 మైళ్ళ దూరాన వున్న కంపెనీలో ఉద్యోగం దొరికినందున అటికి వెళ్ళే ప్రయత్నంలో పాతరికార్డంతా సర్దుతూ జీవిత విషాదగాథను గుర్తుచేసేది "నీడలు" అనే చిన్న కథ.

శాస్త్రిగారి రచన మృదువుగానూ, సడుసుగానూ వుంటుంది. సమాజంలోని విషాద పరిస్థితులను చిత్రించే కథలు, 'రగయిత మనవి'లో ఆశించినట్లుగానే పాఠకుల్లో "ఈ పరిస్థితులు మారాలి" అనే భావం కలిగించుతాయి. రచన పదనిసలు విశాలాన్ని సుందరాలలో కవిత్వానికున్న పదును కలిగి, ఉద్వేగాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా మొదటి రెండు కథలలో కరుణ చిత్రాలను వింటున్నామా అనిపించుతుంది.

ప్రజా జీవితాన్ని, సామాజిక పరిస్థితులను చిత్రించుతూ రచయిత మరిన్ని కథలు, గాథలు వ్రాస్తారనీ, తెలుగు కథాసాహిత్యానికి కొత్తస్థానాన్ని అందుకోవడం తమ తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించగలరనీ ఆశించుతాము.

—మ. దం.

వారసులు

రచయిత: శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు

వెల. రు. 1-00

ప్రచురణ: నవోదయ పబ్లిషర్సు, విజయవాడ 2.

ఆంధ్ర పత్రికలో ధారావాహికగా కనబడినప్పుడూ నవలకు యివ్వడం ఎవరికు ప్రచురణకర్తల పుస్తకరూపంలో తెచ్చారు.

ఆస్తి, వారసత్వంగా వున్నంతకాలం పనుకు ముగ్ధం దంపతులు తమకొక్క కొడుకులున్నా లేకపోయినా అని ఆదుర్దాపడటం సుసామాన్యం.

జీవితమంతా, మరోధ్యాస లేకుండా కామ అనుభవించకుండా, పనులకు పెట్టకుండా, ధనార్జన చేసిన గృహస్థులుంటారు కొందరు వారికి సంతానం లేకపోయిందో, యిక వారి ఆవేదన కంటతడిగా వుండదు. కామ కాస్త గుటుక్కు మనగానే, యేదాయాలో వచ్చి తమ ఆర్జనను స్వయం చేసుకుంటాడనే పూహా రెల్లుపరేళా వారిని పీల్చి పిప్పి చేస్తూ వుంటుంది. అలాగాకుండా వారి జీవిత కాలంలోనేయే "శ్రాద్ధమో" (యూ కేర్ టుటుంబాలకు అలాంటి వారు) సర్వసామాన్యంగా తటస్థపడుతూనే వుంటారు) దాపురించి తమ కళ్ళ ముందరే, తమ ఆస్తిని కాస్తా వారించేశాడాయి చెప్పకలసి దేమీ వుండదు.

పురుషోత్తం ఒక పడ్డి వ్యాపారి. బాగాడబ్బు కూడబెట్టాడు. పనులలోకి కూడ. ఎంతో జీతంతో కాకినాడ 'ఉప్' అనే స్వభావంలేని మనిషి. తన కన్న కూతురు (పురుషోత్తం మొదటి భార్య సంతానం) భర్త యేదో ఆర్థిక యిబ్బందుల్లోవుండి, కాస్తంత పాయమేదో కావాలని అర్థిస్తే, తేడుపాన్నునిరాకరించటంగా కనిపిస్తాడు. ఇక పురుషోత్తం రెండో భార్యకూ సంతానప్రాప్తి లేకపోయింది. అనిచ తనకూ, మనలాయి సహకూడా, యేదో అనరాగావుంటాడంటూ, తన దూరపు బంధువు ఒకణ్ణి చేరదీస్తుంది.

వాణ్ణేమో పట్టి ఆరకాయని ఆదిలోనే తెలుసుకున్నాడు పురుషోత్తం. అయినా పెళ్ళాంమాట కాదనలేక యేదోరకంగా సర్దుకుపోతుంటాడు.

ఆ వచ్చినవాడు వున్నట్టుండి, ఇంత దస్తు చేజిక్కించుకొని, యెదురింటి అమ్మాయితో కలసి ముద్రాసు వుడాయించేస్తాడు. పిల్ల తండ్రి వచ్చి పురుషోత్తం కీడిమీద కూర్చొని, వాళ్ళిద్దరికీ పెళ్ళి చేయించి,

సినీ రంగం

మార్చి 2 వ తేదీన విడుదల అయిన ప్రసూనా వారి 'మనశారం'లో రంగారావు, సావిత్రి.

మధుర సంగీత స్రవంతిలో ప్రేక్షకుల్ని ముంచివేసే సంగీత దర్శక ద్వయం: శంకర్, జైకిషన్

పట్టినదంతా బంగారంచేయగల ప్రతిభాశాలురు కొందరుంటారు. సంగీత దర్శకులు శంకర్ - జైకిషన్‌లు ఆ తరగతికి చెందినవారు. వీరు మహోన్నత శిఖరాలను అధిరోహించి మనవాటికి మన స్మృతిపథంనుండి మరుగునపడే వ్యక్తులు చలనచిత్రరంగంలో కోకొల్లలు.

"ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ" అని లోకోక్తి. అలా మరుగుపడిన వ్యక్తులను మార్చి తెలియజెప్పడానికి సినిమారంగం ఎన్నడూ పూనుకొనలేదు. చలనచిత్ర పరిశ్రమకు తండ్రివంటి వానికే సరి అయిన స్మృతిచిహ్నం ఏర్పడలేదు.

అటువంటి విచిత్రమయిన చిత్రరంగంలో గత దశాబ్దంపైగా విజయవిహారం చేస్తున్న యీ సంగీత దర్శకద్వయం అందరినీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతున్నదంటే అతిశయోక్తి కాదు.

వారు సంగీత దర్శకత్వం వహించిన చిత్రాలలోని పాటలు ప్రజారంజకమయి బహుళ వ్యాప్తి పొందాయనటంలో సందేహించవలసిన పనిలేదు. సాధారణమయిన చిత్రాలు కూడా వారి సంగీత దర్శకత్వ ప్రతిభవల్ల బాక్సాఫీసు చిత్రములుగా పరిణమింపబడ్డ సంఘటనలు అనేకము కాదు. నిజంగా ఇది ఈర్ష్య కలిగించే విషయం.

ఇటువంటి విజయ పరంపర సాధించటం కేవలం 'ఛాన్స్' అనలేం అయితే ఇందులో ఇమిడివున్న రహస్యం ఏమిటి?

ఈ విజయాలు విభిన్న వ్యక్తిత్వములు గల వారియందు సమిష్టి కృషివల్ల లభిస్తున్నాయి అనేది అందరికీ తెలిసిందే.

హుషారుగా అందరితో కలిసి మెలిసి వుండే స్వభావం జైకిషన్‌ది. శంకర్‌దీనికి పూర్తి వ్యతిరేకం. ఎవరితోను అంత మమేకం అవ్వగలవుండే స్వభావం కాదతనిది. అంత మాత్రంచేత వారు తమ అభిరుచులకు తగినట్లుగానే పాటలకు సంగీతం సమకూర్చుకోవటం పొరపాటు. హుషారుగా, కలకలగా వుండే పాటలన్నీ జైకిషన్ సంగీతం అనీ, సాధారణంగా వుండేవన్నీ శంకర్ సంగీతం అనీ అనుకోవటంవన్న పేరే పెద్ద పొరబాటు చేసుకొటుండడు వారు ఇద్దరితోను అతి సన్నిహితంగా వుండే వ్యక్తులే ఏ పాటకు ఎవరు సంగీతం సమకూర్చారో చెప్పలేరంటే అతిశయోక్తి కాదు.

చిత్రంలో ఒక్కొక్క సన్నివేశాన్ని, సందర్భాన్ని ఎన్నుకొని వారు సంగీతం సమకూర్చుతారు. ఒకరి పనిలో మరొకరు జోక్యం కల్పించుకోరు. అందువేతనే వారు సంగీత దర్శకత్వం వహించే చిత్రాలకు చక్కని భాణీలతో సంగీతం సమకూరుతోంది. ఈ విధంగా వారు బాక్సాఫీస్‌పై ద్విముఖ దండయాత్ర సాగిస్తున్నారు.

భారతీయ, పాశ్చాత్య, శాస్త్రీయ సంగీతాలలో వారికి సంపూర్ణమయిన ప్రజ్ఞవుంది. చిత్రం చూచి బయటకు వచ్చే ప్రేక్షకుని మనస్సుకు హత్తుకుపోయి, ఆ పాటను తాను పాడాలనే కోరిక అతనిలో కలిగించాలంటే సంగీతం సాధ్యమయినంత సాధారణ స్థాయిలో వుండాలనేది మొదటినుండీ వీరి నియమం. శాస్త్రీయ పద్ధతులనుండి విముక్తిపొందిన సంగీతం సర్వ జనులను ఆకర్షిస్తుందని వీరిభావ్యవిశ్వాసం.

ఆవారా, అనాడీ చిత్రాలలోని పాటలు పాశ్చాత్య దేశాలలో సేగాక, తూర్పు యూరోప్ ప్రాంతాలలోని సినిమా ప్రేక్షకులలో కూడా బహుళ వ్యాప్తిపొందటంలోగల రహస్యం ఇదే.

పాటలకు పాశ్చాత్య సంగీత పుణాణీలను విపరీతంగా ఉపయోగించే పద్ధతికి వీరు వ్యతిరేకం. అల్లరి చిల్లరి రాక్ అండ్ రోల్ వరుసలతో తాత్కాలికంగా ప్రజాదరణపొంది డబ్బు చేసుకోవాలనే సంగీత దర్శకులకు వీరికచాలా వ్యత్యాసంవుంది. శంకర్ జైకిషన్‌ల సంగీతం భారత సంప్రదాయాలకు అనుగుణంగాను, జానపదరీతులతోనూ నిండివుంటుంది. శాస్త్రీయమైన పునాది లేని మార్పులు తాత్కాలిక విజయం సాధించవచ్చునేమోగాని, శాశ్వతంగా నిలువజాలవనేది వీరి దృఢ విశ్వాసం. వీరు సాధించిన విజయాలే యీ విషయాన్ని ఋజువు చేస్తాయి.

వారు సంగీత దర్శకత్వం వహించే చిత్రాల సంఖ్యకూడా అద్భుతంగా వుంటుంది. సంవత్సరంలో ఎప్పుడు చూచినా వారు సంగీత దర్శకత్వం వహించిన చిత్రం ఏదో ఒకటి ప్రదర్శింపబడుతూనే వుంటుంది త్వరలో వారు సంగీత దర్శకులుగా పనిచేసిన యల్ బి ఫిలింస్ "ఆసరీ-నకిలీ" విడుదల కాబోతున్నది.

ఎంతటి మేధావి అయినా అధిక్రమణవలన మొద్దుబారే అవకాశంవుంది. కాని శంకర్ - జైకిషన్‌లు నిత్యం మార్పు విశ్రాంతి పొందుతూనే వున్నారు. సంగీతాన్ని శంకర్ జైకిషన్‌లు ఆలంబనం చేసుకోలేదు. సంగీతమే శంకర్ - జైకిషన్‌లను తనలో లీనం చేసుకొన్నది. ఇది ఇందులో దాగివున్న రహస్యం.

అన్నపూర్ణావారి 'చదువుకున్న అమ్మాయిలు' లో ఇ. వి. సరోజ.

ప్రేక్షకులచే రసాస్వాదనం చేయించగలవాడే నటుడు

గుంటూరు హిందూకాలేజీ నాటక సమాజంలో శ్రీ బందా కనకలింగేశ్వరరావు ప్రసంగం

"అసమర్థ నటుడు, అపసమర్థ వైద్యునికంటేకూడా సంఘానికి ప్రమాదకారి ప్రజ్ఞావంతుడైన నటుని నటనా ప్రభావం ప్రేక్షకవర్గంద్వారా సంఘంపై ప్రసరిస్తుంది. మానవభావాలలోని నీతి, నియాయితీలను వ్యక్తీకరిస్తూ మానవుని ఉన్నత స్థితికి తీసుకొని వెళ్ళగలిగినదే సరియైన నాటకం. ప్రేక్షకులను, వివిధ రసములను పూర్తిగా ఆస్వాదింపజేయగల్గిన వాడే ఉత్తమ నటుడు గాగల్గుతాడు. యిందుకు తగు అర్హతలుగల ప్రేక్షకులుకూడా అవసరం" అని ఫిబ్రవరి 27 వ సాయంత్రం ఏకాదండమ్యుపంతులు హాలులోజరిగిన సభలో ప్రసంగిస్తూ, ప్రముఖ నటుడు శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు ఉద్ఘాటించారు.

గుంటూరు హిందూకళాశాల నాటక సంఘం వారిచే యేర్పాటు చేయబడిన యీసభకు శ్రీ ఏకా ఆంజనేయులుగారు అధ్యక్షత వహించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ బందా రామమోహనరావుగారు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి చేసిన వేదిక సమర్పించబడింది. శ్రీ కనకలింగేశ్వరరావుగారు తమ ప్రసంగంలో యిలా వివరించారు.

"నటునకు కొన్ని బాధ్యతలున్నాయి. సంఘంలో నటుడు కూడా ఒక భాగస్వామే గాబట్టి, సంఘం బాగాలేదని నిందించడంలో ప్రయోజనం లేదు నటుడు, తన ఉత్తమ నటనతో ప్రేక్షకులను ఆకర్షించుట ద్వారా సంఘాన్ని ఉన్నతస్థితికి తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నించాలి. ఇందుకు ఉత్తమమైన నాటక రచనకూడా అవసరమే రామాయణం, మహాభారతములోని కథలను తీసుకొని, నాటకాల ద్వారాను, సినిమాల ద్వారాను, మానవ ధర్మంలోని నీతి, నియాయితీలను, ప్రస్ఫుటం చేయాలి. వ్యక్తి, అంతరాత్మకు ఉన్న సంబంధం, హృదయానికి మేధస్సుకి జరిగేపోరాటం వ్యక్తీకరించాలి, నటుడు నటనావస్థలో, కేవలం సుఖ పర్యవస్థను గాని. కేవలం జాగ్రదవస్థగాని పొందియుండడు. ఈరెంటికీమధ్య స్థితిలో ఉంటాడు. నటునొక మహాయోగిగా పోల్చినవచ్చును తన్ను తాను మరువగూడదు. ప్రేక్షకులను మైమరపింపజేయాలి. అవస్థను బట్టి నటన. అనగా, ఆయా ఘట్టముల విశిష్టతను నటుడు పూర్తిగా అర్థం చేసుకొని నటించాలి. దీనికి పరిధులు లేవు ఇది పరకాయి ప్రవేశ లాంటిది.

నటుని ప్రజ్ఞావిశేషములను పూర్తిగా ఆస్వాదించగల ప్రేక్షకవర్గం కూడా అవసరమే. నాటకం ఆడబడే భావనకు సంబంధించిన విజ్ఞానం, సంస్కృతి గల ప్రేక్షకవర్గం ముఖ్యావసరం.

నటులు, తమ కీయబడిన పాత్రికు తాము అస్త్రులో, కాదోకూడా నిర్ణయించుకోవాలి. ఇటీవలి కాలంలో వస్తూన్న చిన్న చిన్న నాటకాలు ప్రేక్షకుల్ని రంజింపచుటల్లేదు. ఉన్నతస్థాయి నాటకాలు ప్రదర్శించినటే నటులు సంఘాన్ని ఉన్నతస్థితిలోనుండి ఉన్నతస్థితికి తీసుకొని వెళ్ళగలగాలి"

అనంతరం, శ్రీ కనకలింగేశ్వరరావుగారు, చిత్రనళీయంలోని "బాహుక" పాత్రను ప్రదర్శించారు.

తర్వాత, నాటక సంఘంలోని ప్రతిభావంతులకు, వాద్యసంగీత పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ (శ్రీమతి) సి. సావిత్రిగారు బహుమతులను పంచిపెట్టారు. వందనములతో కార్యక్రమం ముగిసింది. (వి. వి.)

త్వరలో విడుదల కానున్న ఎల్. వి. ఫిలింస్ "అస్లీ-నస్లీ" లో సాధన, దేవానంద్.

'నైన్ అవర్స్ టు రామా'

చిత్ర ప్రదర్శనానికి అనుమతి నిరాకరణ

గాంధీజీ జీవితాన్ని "నైన్ అవర్స్ టు రామా" అన్న చిత్రం సరిగా ప్రతిబింబిందనందున, భారత దేశంలో చాలా మందికి ఆచిత్రం అసంతృప్తి కలిగించే అవకాశం వున్నందున, దేశంలో ఆ చిత్రం ప్రదర్శనను ఆమోదించరాదని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

రాజ్యసభలో శ్రీ సీతారాం జయపూరియా ఇటీవల అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి డాక్టర్ కేశవాడ గోపాలరెడ్డి పై విషయం తెలియజేశారు.

భారతదేశంలో ఆ చిత్రాన్ని నిర్మించడానికి అభ్యంతరం ఎందుకు చెప్పలేదో వివరిస్తూ, చట్టంప్రకారం అట్టి అనుమతి అవసరం లేదని, భారతదేశంలో చిత్ర నిర్మాణంవల్ల కొంత విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జించ వీలవుతుందని, స్థానిక ఫిలిం పనివారికి కొన్ని ఉద్యోగావకాశాలు కల్పించబడతాయనికూడ భావించడమయిందని ఆయన అన్నారు.

"నైన్ అవర్స్ టు రామా" అనే చిత్రం లండన్‌లో ఫిబ్రవరి 19 వ తేదీన బ్రిటిషు పత్రికల వారికి "ప్రీవ్యూ" ఇచ్చారు. స్టానీ కోల్డర్ రచించిన "డే ఆఫ్ డార్క్‌నెస్" అనే నవలను ఆధారం చేసుకొని ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్ వారు ఈ నవల చిత్రాన్ని నిర్మించారు. జె. యస్. కాశ్యప్, మహాత్మా గాంధీ పాత్రను నిర్వహించారు. ఈచిత్రం భారతీయులకు బాధ, అసంతృప్తి కల్గించుతుందని లండన్‌లోని హైకమిషనర్ కార్యాలయంలోని ఒకరు అన్నారు. కాశ్యప్ గాంధీజీ పాత్రను సమర్థవంతంగా నిర్వహించినా, ఈ చిత్రంలో "హాలీవుడ్ కాన్సెప్టు" నూత్రాలు ప్రవేశపెట్టారని తెలుస్తోంది. గాంధీజీ హంతకునికి భగ్నప్రేమ గాథను కూడా అంటకట్టారు.

భారతదేశంలో ఈ చిత్ర నిర్మాణ సందర్భంలో ప్రభుత్వమూ, జిల్లావంటి ప్రముఖులూ సహకారమిచ్చారు. ప్రపంచ పత్రికలవారందరికీ ఇచ్చిన ప్రీవ్యూ సందర్భంలో, భారత హైకమిషనర్ కార్యాలయంవారి నెవరినీ ఆహ్వానించకపోవడం విచిత్రమైన విషయం.

ఈ చిత్రం యూరోపియన్ దేశాలలో విజయవంతమైనా, ఆసియా-ఆఫ్రికా దేశాలలో విఫలమౌతుందని పరిశీలకులు భావించుకున్నారు.

ఈ చిత్రానికి మూలమైన నవలను ఇదివరకే భారతప్రభుత్వం నిషేధించింది.

మద్రాసుకు శ్రీనాగేశ్వరరావు "గుడ్ బై"

మార్చి 10 వ తేదీన మద్రాసులో విజయా గార్డెన్స్‌లో శ్రీ నాగేశ్వరరావు కథ చిత్రోత్సవం జరుగుతుంది. శ్రీ నాగేశ్వరరావు ఇప్పటికి 101 చిత్రాలలో నటించారు. ఇంకా బాల్జు చిత్రాలు తయారీలో వున్నాయి. "గుండమ్మ కథ" తోనే వంద చిత్రాలు పూర్తి అయినా, అప్పట్లో ఈ ఉత్సవం జరుపుదామనుకున్నారు.

ఈ ఉత్సవసందర్భంగా మద్రాసు యూనివర్శిటీ శ్రీ నాగేశ్వరరావు 25 వేల రూపాయలు విరాళం ఇస్తారు. 1957 లో ఆంధ్ర యూనివర్శిటీ కిలాంటి విరాళాన్నే శ్రీ నాగేశ్వరరావు ఇచ్చారు.

ఈ ఉత్సవానికి మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్, కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డి వస్తారు.

మార్చి 10 తర్వాత శ్రీ నాగేశ్వరరావు మద్రాసులో సినిమా కార్యకలాపాలు మానుకొని హైదరాబాద్‌లో కాపురం పెడతారు.

1963 సౌత్ ఇండియన్ ఫిలిమ్ డైరెక్టరీ

శ్రీ ఎ పరంధామరెడ్డిగారి సంపాదకత్వాన తయారైన "1963 సౌత్ ఇండియన్ ఫిలిమ్ డైరెక్టరీ" 'విశాలాంధ్ర' కార్యాలయం చేరింది.

ప్రధానంగా తెలుగు సినీ కళాకారులయిన 46 మంది నటీనటుల సంక్షిప్త జీవితాలను యిందులో పొందుపరచారు. అలాగే దర్శకులు, సంగీత దర్శకులు, నృత్య దర్శకులు, నర్తకీమణులు, సేపధ్య గాయనీ, గాయకులు మున్నగు వివిధ కళాకారులు 83 మందిని గురించి సంగ్రహ సమాచారం కూడా యిచ్చి, వారిని పరిచయంచేశారు. చాలమంది ఫోటోలను కూడా ముద్రించారు.

ఫిలిం నిర్మాణ సంస్థల, కళాకారుల చిరునామాలు కూడా ఆఖరున చేర్చారు మొత్తము 240 పుటలతో, అంజలీదేవి ముఖచిత్రంతో ప్రచురించబడిన దీని వెల రు 2 లు. ప్రతులకు ఎ. పరంధామరెడ్డి, 188, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు 1.

ఆర్. ఆర్. పిక్చర్సువారి "మంచీ - చెడూ" లో బి. సరోజాదేవి

* చిత్రవార్తలు *

ఆంధ్రరాజధానికి ఫిలిం రంగాన్ని మార్చాలని నాటకకళాపరిషత్ విజ్ఞప్తి

ఫిబ్రవరి రెండవ వారంలో హైదరాబాద్‌లో నాటికా, నాటక పోటీలు నిర్వహించిన సందర్భంలో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఈక్రింది తీర్మానం చేసింది:

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి ఈ రాజధాని నగరమైన హైదరాబాద్ ఆంధ్ర సాహితీ కేంద్రంగా శరవేగ అభివృద్ధి వికాసములనందు దున్నది. గిరికి సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, లలితకళా అకాడమీ మున్నగు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల మూలముగా జరుగుతున్న కృషికి, రవీంద్ర భారతిలో నృత్యనాట్య సంగీత సాహిత్య సాంస్కృతిక కార్యక్రమములు సంగు దోహదమునకు సభవారు హర్షం తెలుపుకూ, దీనికన్నింటికీ విశేషముగా పుష్టినొసంగగల ఆంధ్ర ఇలన చిత్రపరిశ్రమ, తన కార్య రంగమును మద్రాసు నుండి రాజధానికి మార్చుకొనుట యుక్తమని యీ సభవారు భావిస్తున్నారు. అన్నపూర్ణా పిక్చర్స్ వారు తమ రంగస్థలమును హైదరాబాద్‌నకు తరలించి నందున వారికి, వారి నమసరించుచున్న ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ మొదలగు చిత్ర నిర్మాణ సంస్థలనూ, హైదరాబాద్ తన నివాసముగా చేసుకొన్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావునూ, యీ సభవారు అభినందిస్తున్నారు. రాజధానిలో కొత్త కాపురము పెట్టి ఆంధ్ర సాంస్కృతి వైభవమునకు దోహదమొసంగు చలన చిత్రి పరిశ్రమకు సర్వవిధ సహకార సౌకర్యములనొసంగి ప్రోత్సహించవలసిదిగా ఆంధ్రప్రభుత్వము వారిని సభవారు అర్థించుచున్నారు."

అత్యావసర పరిస్థితి: ఫిల్ము శాఖ చిత్రాలు

రేడియో, సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన ఫిల్ము శాఖ అత్యవసర పరిస్థితికి సంబంధించి ఇంతవరకు 30 ఫిల్ములు తీసి, పంపిణీ జరిపిందని రాజ్యసభలో శ్రీ కృష్ణచంద్ర అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ రేడియో సమాచారశాఖమంత్రి డాక్టర్ కేశవాడ గోపాలరెడ్డిగారిటీవల తెలియజేశారు. ఈ 30 చిత్రాలలో 23 హ్రస్వ చిత్రాల తరగతికి చెందినవి. 7 డాక్యుమెంటరీ చిత్రాలు ఫిల్ము శాఖ విడుదల చేసే నిమిత్తం 7 హ్రస్వ చిత్రాలు, ఒక డాక్యుమెంటరీ చిత్రం ఇతరులు అందచేశారు.

ఈ డాక్యుమెంటరీ చిత్రాలలో "రోజు రోజుకు మారుతున్న సరిహద్దు రేఖ" లన్న చిత్రం కూడా ఉన్నది. ఇతర అయ చిత్రాలు చిన్న మెత్తాల పాదుపు, జాతీయ రక్షణ సర్టిఫికెట్లు, రక్షణడిపాజిట్ సర్టిఫికెట్లు, సైనిక వైద్య పరీక్షలకు చెందిన దళాలు చేసిన కృషి వంటి విషయాలకు సంబంధించినవి.

"మల్లమాదేవి"

"బాబ్బిలియుద్ధం" పేరిట పబ్లిక్ ప్రొడక్షన్సువారు తీస్తున్న చిత్రానికి 'మల్లమాదేవి" అని పేరు మార్చినట్లు తెలస్తున్నది. బాబ్బిలి రంగారావు భార్య మల్లమాదేవిగా శ్రీమతి భానుమతి నటిస్తున్నది.

ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ పి. సీతారాంగారు ఒక వెంగళరాయుడు పాత్రను కూడా ధరిస్తున్నారు.

వోల్గా ప్రొడక్షన్స్

అంజలీదేవి, ఎన్. టి. రామారావు నాయికా నాయకులుగా నటిస్తున్న వోల్గా ప్రొడక్షన్సువారి చిత్రం త్వరలో నాణీ ఫిల్ము ద్వారా విడుదల కావచ్చును. దీనికి శ్రీ మాదాపురం అప్పారావుగారు దర్శకత్వం నిర్వహిస్తున్నారు. వీరే కథకులుకూడా. వివాహాల విషయంలో అంతస్తులు కంటే అంతరంగాలకే ప్రాముఖ్య మివ్వాలనేది చిత్రంలోని ముఖ్య సారాంశం. దీనిలో గుమ్మడి, కన్నాంబ, రేలంగి, గిరిజ, రాజనాల, సూర్యకాంతం, రమణారెడ్డి, సత్యనారాయణ, మిక్కిలినేని, ఛాయాదేవి, అమర్‌నాథ్‌లు నటిస్తున్నారు. సంభాషణలు: సముద్రాల (జూ), పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, రాజశ్రీ; నృత్యం: వెంపటి, సంగీతం: పెండ్యాల, నిర్మాత: జూపూడి వెంకటేశ్వరరావు.

"వాల్మీకి" వెండితెర నవల

జూపిటర్ పిక్చర్సువారు నిర్మించిన "వాల్మీకి" చిత్రం వెండితెర నవల 'విశాలాంధ్ర' కార్యాలయం చేరింది. దీనిని శ్రీ జి. వి. జి. గారు కూర్చారు. భాస్కర్ పబ్లికేషన్సు (మద్రాసు-17) వారు ప్రచురించారు.

ఆయా సందర్భాలకు తగిన చిత్రములతోనవే ముద్రించిన ఈ 96 పుటల పుస్తకం వెల రు 1-8 న.పైసలు. ప్రతులకు స్వతంత్ర పబ్లిషర్సు, గాంధీనగరం, విజయవాడ-3.

మంచి ఫోటోగ్రఫికి బహుమతులు

"హంట్లీ పాంకర్ ఉపకథ", "అభిజన్", "సాహిబ్ బీబీ గులాం" చిత్రాల కామరామెన్‌కు భారతప్రతి కాఫోటోగ్రాఫర్ల సంఘం ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా బహుమతులు ఇచ్చింది.

శ్రీ తిరుపతమ్మ కథ

గోకుల్ ప్రొడక్షన్సువారి "తిరుపతమ్మ" కథ అనే చిత్రాన్ని తీస్తున్నారు. శ్రీ బాల్లి మంత శివరామకృష్ణయ్య సంభాషణలు వ్రాస్తున్నారు. శ్రీ దాశరథి పాటలు వ్రాస్తున్నారు.

ఇందులో యస్. టి. రామారావు, రాజసులోచన ముఖ్యపాత్రలు నటిస్తున్నారు.

చిత్ర జగత్తు

(5 వ పేజీ తరువాయి)

టానికి ప్రబలమైన నిదర్శనం కళాకారులకు జీవిత సంఘటనల "బరువు" ఏమాత్రమూ తెలియక పోవటం. నిత్య జీవితంలో అతి చిన్న నిర్ణయాలు చెయ్యటానికూడా అంతు లేని ప్రతిబంధకాలు కలుగుతాయి. కళ్లలో పాత్రలు ఎంతో పెద్ద నిర్ణయాలు కూడా ఇట్టే చేసేస్తాయి. ఒక కుర్రాడు గాని, కుర్రదిగాని పుట్టి పెరిగిన వాతావరణంలోనుంచి బయటికి వెళ్ళిపోవటం ఏమీ తేలికైన పనికాదు. ఒకరిని ప్రేమించివట్లు రూఢిచేసుకుని వివాహ నిర్ణయం చేసుకోవటమైనా అలాటిదే. కేవలాన్యాంగా చిత్రించవలసిన జీవితాన్ని పలీసుగళ్ళలాగా చిత్రించటంవల్ల కళల ద్వారా జీవితానికి ఏం లాభం? నేను అతి సాధారణ సంఘటనలనే కథల్లో ప్రవేశపెడతానని కొందరన్నారు. ఆ చిన్న సంఘటనలనైనా వాస్తవికంగా చిత్రించానన్న తృప్తి నాకు కలగటంలేదు. అటువంటప్పుడు అసాధారణ సంఘటనలను తీసుకుని అవాయితీగా వస్తున్న వరవడిలో చర్వితచర్వణంగా చిత్రించటంవల్ల ప్రయోజన మేమిటి? ... జీవితాన్ని ఉన్నదానికంటె మరింత మాయగా చిత్రించటంలో సినిమాలూ, నాటకాలూ, కథలూ ఒకదానికన్న మరొకటి పక్కపిసరు మాత్రమే మెరుగుగా ఉంటున్నాయి. ఇవి జీవితాన్ని జ్ఞాపకం చెయ్యటానికే జంకుతుంటే జీవితాన్ని అర్థమయేటట్లుచేసే అవకాశం ఎక్కడ? జీవితంలో సంస్కరించదగిన విషయాలున్నప్పుడు కళలు అంతో ఇంతో బాధకలిగించాలని నా నమ్మకం. అంటే కళలు దిగులుగా ఉండాలని కాదు, హాస్య వ్యంగ్య ధోరణిలో ఉన్నప్పటికీ హాస్యం కేవలం చురుకు ఉండాలి కందుకూరి, చిలకమర్తి గార్లహాస్యంలాగా కళారంగం కన్న దౌర్భాగ్యంగా వున్నది రాజకీయ రంగం. ప్లానులు అమలుజరుగుతున్న కొద్దీ సాధారణ ప్రజల దారిద్ర్యం పెరుగుతున్నది, నిరుద్యోగ సమస్య హెచ్చుతున్నది. జాతీయాభివృద్ధి ప్రణాళికలూ తాడుంటే కొలలేదు. కొలవుం టేతాడుండటంలేదు. ప్లానులు వాస్తవంగా ఉన్నప్పుడుకూడా అవి అమలుజరిగే పద్ధతులు "మాయ" గానే ఉంటున్నాయి. ఒకవంక డబ్బు చాలటంలేదు. మరొకవంక డబ్బు కైంకర్యమైపోతున్నది.

మద్రాసు రాష్ట్రంలో 5,500 ప్రభుత్వోద్యోగాలకు అప్లయి చేసుకోమనగా ఫీజర్ లేబరేటరీకి డెక్కటం పనికిరాదన్నవాడు దొరకలేదు అని పత్రికల్లో వార్తలు. చదువుకుంటూనే వార్తకి పేట్లు లేవు.

ఆర్థికంగా ప్రైవేటురంగమే నలుగురికి ఉద్యోగాలిస్తున్నది. అత్యధిక సంఖ్యాకులైన యువకులు ఇప్పటికీ ఆ రంగాన్ని సమ్మతుకోలేకున్నత విద్యలకు ఎగబడుతున్నారు.

ఈ 15, 16 ఏళ్ళనుంచీ అధికారం చేపట్టు ప్రజలదే అయినా ఎక్కడికక్కడ ప్రాంతీయ పరిపాలన స్థానిక ప్రజలదే! వాళ్ళకి దట్టంలేదు, వాళ్ళ అధికారానికి తిరుగు లేదు. ప్రాంతీయ ప్రభుత్వ యంత్రం, పోలీసు శాఖతో సహా, వారిచేతి కీలుబొమ్మ ఇది బహిరంగంగా అందరికీ తెలిసిన విషయాలు, రహస్య శాఖవారి రహస్య రిపోర్టులు కావు, కాని కేంద్ర ప్రభుత్వానికి ఈ పరిస్థితిని మార్చేశక్తి లేదు. ఈ పులులు రాజకీయంగా ఘనమైన పాత్రి నిర్వహిస్తున్నాయి. అలాటప్పుడు ఎన్నికలు దేనికి? అంతా మాయ!

చీనాతో సరిహద్దున ఘర్షణ జరిగింది. మన సరిహద్దున దురాక్రమణ జరిపింది చీనావాళ్లో, కమ్యూనిజమో తెలియకుండా పోయింది యుద్ధం కొన్ని వందల కమ్యూనిస్టులు హైదు చేయబడ్డారు. "ఇది పరిమిత యుద్ధమే నా నమ్మకం" అని నెహ్రూ అన్నప్పటికీ "కంట్రాకు" దేవత విజృంభించి యుద్ధ రంగానికి కొన్ని వందల మైళ్ల దూరాన కందకాలు త్రవ్వించింది! దేశద్రోహులూ, స్వార్థపరులూ, దేశభక్తి మాటు తగిలించుకుని ప్రభుత్వం మీద ఘోరమైన ఆపాదనలుచేశారు. డబ్బులు వసూలు చేసుకున్నారు! వాళ్ళనెవరూ జైలులో పెట్టలేదు. చీనా తగాదా వెంటవున్న అసలు సమస్యను విడిచిపెట్టి దాన్ని అడ్డం పెట్టుకుని కొన్ని పత్రికలు అవాకులూ, చవాకులూ రాశాయి. రాస్తున్నాయి. నిన్న మొన్నటిదాకా రాజకీయ విజ్ఞులూ, నాయకులూ అని పించుకున్న రాజాజీ దళంవారు అంతర్జాతీయ రాజకీయ పరిస్థితీ, పెట్టుబడిదారీ దేశాలలోని ఆర్థిక సంక్షోభమూ అర్థం కాకట్లుగా ఇండియాను తొట్టెస్థానం మానమనీ, పశ్చిమ దేశాలను శరణు చొరమనీ పలవో లిస్తున్నారు; అర్థిక ప్రణాళికలు వద్దంటున్నారు, దొడ్డిదారిన మళ్ళీ మనని కసాయి దైదులోకి చొరబడమనీ, అదే మనకు ముక్తి మార్గమనీ అంటున్నారు. ఇది రాజకీయ విజ్ఞత ఎలా అవుతుంది? మాయ!

అమెరికావాళ్ళు ఇన్నాళ్ళూ పాకిస్తానును మనమీదికి ఎగదోశారు. ఇప్పుడు కూడా అయూబ్ చెప్పి కొరికి కాశ్మీరులో సాధ్యమైనంత కాలక్షేపం అవుతున్నారని వినికిడి. ఇండియా చీనాల మధ్య సరిహద్దు సంప్రతింపులు లోపం కృషి చేస్తున్నందుకు రంజాన్‌కి "పసాయం" విరగకీశారు. కాని వాళ్లు మనకు ఆయుధా లిస్తున్నారు! వాళ్లు మనకు హితులా, అహితులా? ఎవరు ఇష్టంవచ్చినట్లు వారనుకోవచ్చు అంతా మాయ!

రష్యా మనకు పట్టికు ఆర్థికరంగంలో చాలా సహాయం చేసింది. మిగ్ విమానాలిచ్చింది. అలాటి విమానాలు తయారుచేసే ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నది. అయితే రష్యా కమ్యూనిస్టు దేశం. ఇంతకీ రష్యా మనకు మిత్రుడా, శత్రువా? ఏ అభిప్రాయమైనా చెప్పండి, కాని ప్రచురించే పత్రికలు చేసు చెబుతాను.

ఈ వారమే ఒక రేడియో ప్రసంగభాగం నా చెవిన పడింది. ప్రసంగం చేసేవాడు నేపాలో మన జవాన్లు ఇంకా యుద్ధం చేస్తున్నట్లు మాటాడాడు! జగత్తుమపట్టి పీడించి, మనుషులను కీలుబొమ్మలు చేసి ఆడించే మహామాయలో ఇది కూడా ఒక భాగమే!

కనిపించని కత్తెర

(4 వ పేజీ తరువాయి)

మాస్త్రం ప్రయోగించేటప్పుడూ మాత్రమే దానిని ఆయన చేసుకునేవాడు ఒకరకంగా ఈ హంటింగుకోటు ఆఖరి ఆకర్షణయొక్క చిహ్నలవచ్చు. ఆయన ఆ హంటింగుకోటు చేసుకొని క్లబ్బుకు రాగానే ఈ రోజు ఆ ప్రతిద్వంద్వికి శ్రేయస్కరమయిన రోజుకాదు అనుకునేవాడు క్లబ్బు మెంబర్లు ఆ ప్రతిద్వంది స్త్రీయే కావచ్చు లేక బోటు రేసులోని ప్రతిద్వంది కావచ్చు.

మరువాడు కుమార్జీ హంటింగుకోటు చేసుకొని క్లబ్బుకురాగానే క్లబ్బులో గుసగుసలు బయలు దేరాయి:—

"ఈ రోజు యుద్ధ ప్రకటనేమో"

"మాచ్ ఫైనల్ కొచ్చింది" అనికొకరూ

"పాపం" అని ఇంకొకరూ

లక్ష్మీ సౌందర్య రాణి అయిన రజియా అతావుల్లా తన స్నేహితురాలయిన మిసెస్ రజాతో, ఇతను ఎవరయ్యా ఈ ఆడమనిషి లాంటి డ్రెస్ చేసుకున్నాడేం? అన్నది.

"ఇతను కుమార బలదేవసింగు, చాలా ప్రతిభావంతు డంటారు" అన్నది మిసెస్ రజా.

"రజియా, పో, ఛీ ఛీ అప్పుడు ఆడ మనిషిలా వున్నాడే" అన్నది చిరాకుచేసుకుంటూ పెళ్ళాం ప్రమీల కుమార్జీ తన స్నేహితుడైన గిరిధారీ లాల్ చెవిలో ఈ హంటింగు కోటులో ఏమి మాహాత్మ్యముందో కాని ఇదితొడుక్కున్నిరోజున ప్రతి స్త్రీ తనయిష్టమంటు పెళ్ళిల్లుతుంది సుమా అన్నాడు రహస్యంగా.

ఈ సంభాషణలు యాట్ క్లబ్బు వరండాలో సాగుతున్నాయి. ఈవరండాకు మెట్లు కిప్ పెరేడ్ నుండి పడుచువరకూ పోతున్నాయి. అక్కడ పేకెట్లు బ్రిడ్జ్ ను ఆడుకుని అక్లబ్బు బోట్లు నిలబడి ఉన్నాయి. ఈ రోజు బోటు నడపడానికి ఈ కోటు ధరించాడు కుమార్జీ. ఆరకు వేలారాయని బోటు నడపడానికి ఆహ్వానించి ఆమెని తన "క్రూ" చేసుకొన్నాడు. కాలుగున్నర మైళ్ళ ఆరేసులో ఆయన బోట